వార్త

## రాస్ చిరుధాన్యాల ఉత్పత్తిమేళ

తిరుపతి,జూన్ 20ప్రభాతవార్త:



రాస్ కృషివిజ్ఞానకేంద్రం,నాబార్డు సంయుక్తంగా తిరుపతిలో చిరుధాన్యాల ఉత్పత్తుల మేళ. సాగుపై అవగాహన శిబిరం మొదలైంది. తిరుపతిలోని రాస్ ప్రధాన కార్యాలయంలో రాస్ కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీనివాసులు,రాస్ సిబ్బంది, చిరుధాన్యాల పంటల రైతులు పాల్గొన్నారు. తిరుపతి పరిసరాల్లోని రైతులుపాల్గొని వర్షాధారిత వ్యవసాయ అనుబంధ రంగాల చిరుధాన్యాలు సాగు సులభతరమని వివరించారు.

## డ్రోన్ పరికరం ద్వారా పిచికారి చేయడం రైతులకు లాభం



రేణిగుంట, జూన్ 26 ప్రభాతవార్త: వరి రైతులు డ్రోన్ పరికరం ద్వారా పొలాల్లో క్రిమి సంహారక మందులను, ఎరువులను పిచికారి చేస్తే లాభసాటిగా ఉంటుందని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాముకుమార్ అన్నారు. రేణిగుంట మండలం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా బుధవారం విజ్ఞాన కేంద్రం హెడ్ సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండలంలోని గొల్లపల్లి గ్రామంలో చిత్తూరు ఆత్మ సహకారంతో శాస్త్రవేత్త రాముకుమార్ డ్రోన్ యంత్ర పిచికారిపై వరి రైతులకు ప్రయోగ పూర్వకంగా అవగాహన కల్పించారు. ఎంతో సమయం తీసుకుని పిచికారిని పనులు కొన్ని నిమిషాల వ్యవధిలోడ్రోన్ పరికరం ద్వారా సురక్షితంగా చేయవచ్చనఇ రాముకుమార్ వివరించారు. కార్యక్రమంలో ఆత్మ సహసంచాలకులు రత్నప్రసాద్, వ్యవసాయ అధికారి వేణు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

## కేవీకేకు ప్రశంసాపత్రాలు

రేణిగుంట: మండలంలోని కరకంబాడి వనస్థలిలోని రాస్ కేవీకేకు భారతీయ వ్యవసాయ సాంకేతిక పరిశోధన, వినియోగసంస్థ నాలుగు విభాగాల్లో ఉత్తమ సేవలను అందించినందుకుగాను ప్రశంసాపత్రాలను అందుకున్నట్లు కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు రాజమండ్రిలో జరిగిన జోన్–10 కేవీకేల వార్షిక జోనల్ సమావేశంలో వ్యవసాయ శాస్త్రజ్ఞులు, నిపుణులు, నాలుగు రాష్ట్రాల కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ముగింపు సమావేశంలో కరకంబాడికి చెందిన రాస్ కేవీకేకు జిల్లాలో భూసార పరీక్షలపై అవగాహన కల్పించి రైతులు అవలంబించేలా కృషిచేసిందుకు, నూనె గింజల పంటల్లో రైతుల ఆదాయం పెంచే దిశగా ప్రదర్శన క్షేత్రాలు, వ్యవసాయ యాంత్రీకరణ, ఉత్తమ వికశిత్ భారత్ సంకల్పయాత్ర విభాగాలలో జిలాల్లోని రైతులకు అత్యుత్తమ సేవలను అందించినందుకు



ప్రశంసాపత్రాలను అందుకుంటున్న డాక్టర్ శ్రీనివాసులు

గాను ప్రశంసాపత్రాలను అందించారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు భారత వ్యవసాయ పరిశోధన, సాంకేతిక మండలి ఉన్నతాధికారుల నుంచి ప్రశంసాపత్రాలను అందుకున్నారు. దీంతో కేవీకే శాస్త్రవేత్తలను రాస్ జనరల్ సెక్రటరీ వెంకటరత్నం అభినందించారు.

28/06/2024 | Tirupati | Page : 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

## ముగిసిన చిరుధాన్యాల ఉత్పత్తుల మేళా



చిరుధాన్యాల ఉత్పత్తుల మేళాను సందర్శిస్తున్న ప్రజలు

తిరుపతి కల్చరల్: రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, నాబార్డు సహకారంతో రాస్ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 20వ తేదీన ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ఉత్పత్తుల మేళా శనివారంతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ వివిధ రకాల చిరుధాన్యాలు, చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారం, తిరుబండారాల, కూరగాయలు, ఆకుకూరలు, నేరేడు, పచ్చళ్లు, జనపనార బ్యాగులు, పప్పు ధాన్యాలు, మట్టి కుండలు, పాత్రలు, మామిడి, జామ వంటి విక్రయాలు సాగాయన్నారు. మూడు రోజులపాటు సాగిన మేళాలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన రైతులు, మహిళలకు చిరుధాన్యాల సాగులో యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.



ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు

23/06/2024 | Tirupati | Page : 9
Source : https://epaper.sakshi.com/